# ఈ న్యూస్
తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 36 | గురువారం | 15 మే, 2025. | @ enews



రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి
ఈ న్యూస్ ఆహ్వానం పలుకుతుంది

ఈ న్యూస్
దినపత్రికలో జిల్లా, నియోజక వర్గ,
మండల స్థాయిలో పనిచేయుటకు
రిపోర్టర్లు కావలెను

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది
ఆసక్తి ఉన్నవారు కింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు

9966884450
8686866386

www.enewsdaily.in




### కల్నల్ సోఫియా ఖురేషీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మధ్యప్రదేశ్ మంత్రి, బీజేపీ నేత విజయ్ షాపై హై కోర్టు సీరియస్

# కేసు నమోదు

భారతీయ వీర వనితను ఉగ్రవాదుల సోదరి అంటూ చేసిన వాక్యాల నేపథ్యంలో మధ్యప్రదేశ్ హైకోర్టు బుధవారం బీజేపీ మంత్రి విజయ్ షాపై తీవ్రంగా పరిగణిస్తూ.. సుమోటోగా స్పందించిన హైకోర్టు.. తక్షణం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది.

వివరాలు 2వ పేజీలో



## మత్తుకు బానిసలు అవుతున్న యువత, విచ్చలవిడిగా గంజాయి వినియోగం యువకులు, విద్యార్థులే టార్గెట్

2

# మృగాళ్ళకు మరణించే వరకు జైలు

పొల్లాచ్చి కేసులో కోయంబత్తూరు మహిళా కోర్టు తీర్పు సర్వత్రా సంబరాలు బాణసంచా హోరు, స్వీట్ల పంపిణీ

3





## సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదు

రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపికకు సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

3



## అందాల పోటీలు ప్రారంభించడం కాదు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించండి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

2

# గులాబీ బాస్ గా కేటీఆర్ తేల్చేసిన హరీష్



## బీఆర్ఎస్ లో ఏమి జరుగుతోంది ?

పార్టీలో జరుగుతున్న పరిణామాలు మాత్రం వారసత్వపు కుమ్ములాట తీవ్రమవుతున్నదన్న సంకేతాలనే పంపుతోంది.

6



## ఆపరేషన్ కగార్‌పై సీఆర్పీఎఫ్ డీజీ కీలక వ్యాఖ్యలు

ఆపరేషన్ కగార్ లో కర్రెగుట్టపై భారీగా ఆయుధాలు, రాకెట్ లాంచర్లు, గ్రెనేడ్ లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు

3



## అర్హులందరికి రాజీవ్ యువ వికాసం రుణాలు మంజూరు చేయాలి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పొనుగోటి రంగా

2



## వారం రోజుల్లో టీపీసీసీ కొత్త కార్యవర్గం ఏర్పాటు?

6

తెలంగాణ రాష్ట్ర సమాచార (హక్కు) కమిషన్ కు కొత్తగా నియమితులైన కమిషనర్ల పదవీ స్వీకార ప్రమాణ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



6

సమగ్ర వేదిక

# అందాల పోటీలు ప్రారంభించడం కాదు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించండి



ఈ న్యూస్, ఇల్లంతకుంట: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రపంచ అందాల పోటీలను ప్రారంభించడం మానుకొని రైతుల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం ఇల్లంతకుంట మండలం కనపర్తి గ్రామంలో అకాల వర్షం వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రైతులను అన్ని విధాల ఆదుకుంటామని ఎన్నికల సందర్భంగా చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రైతులను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తుందని ఆయన అన్నారు. రైతులు పూర్తిస్థాయిలో కోతలు జరిగినప్పటికీ ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. రైతుల కొనుగోలు చేసిన ధాన్యానికి బోనస్ ఇస్తామని ముఖ్యమంత్రి బోగస్ మాటలు చెప్పారని అన్నారు. రైతులు పండించిన పంటలకు బోనస్ ఇవ్వడం పక్కన పెడితే కనీసం కొనుగోలు చేసే దుస్థితి కూడా లేదని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వానికి నష్టం వచ్చిన పరవాలేదని కెసిఆర్ ప్రతి గింజను కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నారని గుర్తు చేశారు. అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రపంచ అందాల పోటీలలో ఎంజాయ్ చేస్తున్నారని అన్నారు. అకాల వర్షాలతో ధాన్యం మొత్తం తడిసి రైతన్నలు ఏడుస్తున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో అకాల వర్షాలతో తెలిసిన ధాన్యాన్ని రైతులు రోడ్లపైనే ఆరబోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకోవాలని వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి అన్ని రకాల ధాన్యాలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.





### కల్నల్ సోఫియా ఖురేషీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మధ్యప్రదేశ్ మంత్రి, బీజేపీ నేత విజయ్ షాపై హై కోర్టు సీరియస్

# కేసు నమోదు

**భారతీయ వీర వనితను ఉగ్రవాదుల సోదరి అంటూ చేసిన వాక్యాల నేపథ్యంలో మధ్యప్రదేశ్ హైకోర్టు బుధవారం బీజేపీ మంత్రి విజయ్ షాపై తీవ్రంగా పరిగణిస్తూ.. సుమోటోగా స్పందించిన హైకోర్టు.. తక్షణం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది.**

జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ను నడిపించిన ఆర్మీ అధికారి కల్నల్ సోఫియా ఖురేషీపై దేశవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తాయి. ఇలాంటి సమయంలో సోఫియాను ఉద్దేశించి మధ్యప్రదేశ్ మంత్రి, బీజేపీ నేత విజయ్ షా చేసిన వ్యాఖ్యలు దేశంలో కలకలం రేపాయి. ఆమె మతాన్ని, వ్యక్తిత్వాన్ని కించపరిచేలా విజయ్ షా చేసిన వ్యాఖ్యలు ఆయన వక్రబుద్ధికి నిదర్శనంగా నిలిచాయి. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్ హైకోర్టు ఇవాళ బీజేపీ మంత్రి విజయ్ షాపై తీవ్రంగా స్పందించింది. ఈ వ్యవహారంపై సుమోటోగా స్పందించిన హైకోర్టు.. తక్షణం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో పోలీసులు మధ్యప్రదేశ్ మంత్రి విజయ్ షాపై కేసు నమోదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన వ్యాఖ్యలు వాస్తవమని తేలితే హైకోర్టు తగిన చర్యలు తీసుకోబోతోంది.

## బస్సు సౌకర్యం కల్పించాలి సిపిఎం ఆధ్వర్యంలో వినతి



ఈ న్యూస్ మునగాల (తోకల సైదులు): కోదాడ డిపో నుండి మునగాల మండల కేంద్రము మీదుగా గణపవరం, తిమ్మారెడ్డి గూడెం, కొక్కిరేణి ,వెలిదండ , కీతవారి గూడెం మరియు హుజూర్నగర్ వరకు బస్సు సౌకర్యం లేక నాలుగు మండలాల రైతులు, ప్రజలు ,వృద్ధులు, వికలాంగులు విద్యార్థినీ, విద్యార్థులు వ్యాపారస్తులు, చాలా తీవ్రమైన ఇబ్బంది గురివుతున్నారు. జూన్ నెలలో కాలేజీలు స్కూల్స్ ,ఉన్నందున విద్యార్థిని, విద్యార్థులకు చాలా ఇబ్బందికి గురి అవుతున్నారు.గతంలో స్థానిక ఎమ్మెల్యే కి విన్నవించడం జరిగింది. కావున తక్షణమే రెగ్యులర్ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ రావు కి కొక్కిరేణి సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, పార్టీ కోదాడ టౌన్ కార్యదర్శి మిట్టగడుపుల ముత్యాలు, గ్రామ శాఖ కార్యదర్శి మండల కమిటీ సభ్యులు, నందిగామ సైదులు, రేఖ లింగయ్య పాల్గొన్నారు




## విచ్చలవిడిగా గంజాయి వినియోగం యువకులు, విద్యార్థులే టార్గెట్

ఈ న్యూస్, హుజురాబాద్ (రాఘవుల శ్రీనివాసు): విద్యార్థులు యుక్త వయసులో విద్యాబుద్ధులు నేర్చుకుని, ఉన్నత విద్య, ఉద్యోగాలు సాధించాల్సిన యువత గంజాయికి అలవాటు పడి తమ బంగారు భవితను చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. కుటుంబానికి, గ్రామానికి మంచి పేరు తెస్తాడని తల్లిదండ్రులు కలలు కంటుంటే వీరు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. నాడు పట్టణాలకే పరిమితమైన గంజాయి భూతం నేడు గ్రామాలకు పాకింది. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడుతూ చోరీలకు పాల్పడుతూ, ఇతరుల పై దాడులు చేస్తూ ప్రమాదాలకు పాల్పడడం, ప్రేమ వ్యవహారాలు తదితర కారణాలే కాకుండా తల్లిదండ్రులను డబ్బులు అడగడం ఇవ్వకపోతే దాడులు చేస్తున్నారని ఆరోపణలు కూడా వినిపిస్తుంన్నాయి. హుజురాబాద్ తో పాటు పరిసర గ్రామాలలోని కొంత మంది యువత గంజాయి మత్తులో జోగుతున్నారు. గంజాయి మాఫియా ఇంటర్, డిగ్రీ విద్యార్థులే లక్ష్యంగా కొన్ని గ్రామాలను, గ్రామ శివారులో ఉన్నగుట్టలను, అడ్డంగా చేసుకొని వ్యాపారానికి దిగారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. యువకులే మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు కూడా తెలుస్తోంది. ఇటీవల హుజురాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి సరుఫరా చేస్తున్న వ్యక్తులకు పోలీసులు పట్టుకున్నారు. కొందరు యువకులు మద్యం, మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. సిగరెట్ లోని తంబాకును దులిపేసి దాని స్థానంలో గంజాయిని నింపుకొని దమ్ము లాగిస్తూ హుక్క తరహాలో యువకులకు అలవాటు చేసింది. మత్తుకు అలవాటు పడిపోయిన యువకులు నేరాలకు అలవాటు పడిపోతున్నారు. ఒకరితో ఒకరు స్నేహం చేస్తూ గంజాయి వ్యసనాన్ని అంటురోగంగా చేసుకుంటూ మత్తే ప్రపంచంగా యువత గంజాయికి బానిసౌవుతుంది. బానిసలుగా మారిన యువకుల శరీరాకృతి సైతం మారిపోయి మానసిక రోగులుగా విచిత్రంగా వ్యవహరిస్తున్నారు. తొలి దశలో గుర్తించలేని తల్లిదండ్రులు ఆలస్యంగా తెలుసుకొని తమ పిల్లలకు కౌన్సిలింగ్ లు ఇప్పిస్తూ మామూలు స్థితికి తీసుకొచ్చేందుకు పడరాని పాట్లు పడుతున్నారు.

## తల్లి తండ్రులదే బాధ్యత

యువత పక్కదారి పడుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా లేకపోతే అనేక ప్రమాదాలు జరిగే పరిస్థితులు ఉన్నాయి. పిల్లల తల్లిదండ్రులు వారి ప్రవర్తనను గమనిస్తూ ఉండాలి. కాలేజీలకు వెళ్తున్నారా లేదా, ఎవరితో తిరుగుతున్నారు, ఏం చేస్తున్నారు అనే అంశాలపై దృష్టి సారించాలి. లేదంటే పిల్లల భవిష్యత్తు పాడైపోతుందని వైద్యులు పేర్కొంటున్నారు. పిల్లల ప్రవర్తనలో ఏమాత్రం తేడా కనిపించినా తల్లిదండ్రులు అప్రమత్తం కావాలని సూచిస్తున్నారు.

## కఠిన చర్యలు తీసుకుంటాం




గంజాయికి బానిసలు అవుతున్న యువత చెడువ్యసనాలు పట్టకుండా తల్లిదండ్రులు చాలా అప్రమత్తంగా ఉంటూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సీఐ కరుణాకర్ అన్నారు. యువత తమ ఉజ్వల భవిష్యత్తును, ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని ఆయన కోరారు. గంజాయి రవాణా చేసిన, అమ్మిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటాని హెచ్చరించారు. వీటిపై సమాచారం తెలిస్తే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. పిల్లలు గంజాయికి బానిసలుగా మారినట్లయితే తల్లిదండ్రులు తమ దృష్టికి తీసుకొస్తే వారికి కౌన్సిలింగ్ ఇచ్చి మార్పు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. గంజాయికి అడ్డుకట్ట వేసేందుకు అవగాహన చర్యలు చేపడతామని ఆయన తెలిపారు.



## అర్హులకు రాజీవ్ యువ వికాసం రుణాలు మంజూరు చేయాలి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పొనుగోటి రంగా

ఈ న్యూస్ – మునగాల (తోకల సైదులు): రాజీవ్ యువ వికాసం సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసిన అర్హులందరికీ రుణాలు మంజూరు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పొనుగోటి రంగా డిమాండ్ చేశారు. సిబిల్ స్కోరు ఆధారంగా రుణాలను నిరాకరించడాన్ని తక్షణం ఆపాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. అనవసర నిబంధనలతో అర్హుల సంఖ్యను తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలను మానుకోవాలని, లేకపోతే జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో ఉద్యమం నిర్వహిస్తామని హెచ్చరించారు. రుణాల మంజూరులో ఎమ్మెల్యేలు, రాజకీయ నాయకుల జోక్యం లేకుండా, అర్హులందరికీ నేరుగా రుణాలు మంజూరు చేయాలని, బ్యాంకుల జోక్యాన్ని తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసం బడ్జెట్ ను రూ.6 వేల కోట్ల నుంచి రూ.15 వేల కోట్లకు పెంచాలని సూచించారు.



ఛత్తీస్గఢ్-తెలంగాణ సరిహద్దులోని కర్రెగుట్టల్లో ఈవారం భద్రతా దళాలు చేపట్టిన నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్ను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశంసించారు. "నక్సలిజంపై ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద ఆపరేషన్లో 31 మంది ప్రముఖ నక్సలైట్లు హతమయ్యారు" అని ఆయన చెప్పారు. దీనిని ఆయన "చారిత్రక" విజయంగా అభివర్ణించారు. భద్రతా సిబ్బందిలో ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా కేవలం 21 రోజుల్లోనే ఆపరేషన్ పూర్తయిందని చెప్పారు.

# హుజూరాబాద్ లో కాంగ్రెస్ నాయకుల దిష్టిబొమ్మలు దగ్ధం

ఈ న్యూస్,హుజురాబాద్ (రాఘవుల శ్రీనివాసు): భారతీయ జనతా పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ ఉద్యమకారుడు ఈటెల రాజేందర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకులు, జగ్గారెడ్డి, దిష్టిబొమ్మ హుజురాబాద్ బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో దహనం చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాటం చేసిన ఈటెల రాజేందర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగ్గారెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ క్షమాపణ చెప్పాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మలు, రాస్తారోకోలు చేస్తామని హుజురాబాద్ బిజెపి నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నల్ల సుమన్, రావుల వేణు, పోతుల సంజీవ్ ముచ్చ సమిరెడ్డి, కాశిరెడ్డి మహేందర్ రెడ్డి, మండల సాయిబాబా, కొలిపాక శ్రీనివాస్, గుద్దేలుగుల సమ్మన్న, గంట సంపత్, విజయ్ కుమార్, యాల్ల సంజీవరెడ్డి, మునిగంటి నాగరాజు, బొరగల సారయ్య అంకతి వాసు, వేముల హృతిక్ గౌడ్, బొరగాల అజయ్, గూడూరు కొండాల్ రెడ్డి, యాళ్ళ రాజిరెడ్డి, రేపాక రాజు, భాస్కర్ యాదవ్, రాజేష్ కన్నా కొడిమ్యాల పవన్, మొలుగూరి రాజు, అఖిల్, తోకల లాలు ప్రసాద్, ఎండి బాబర్, తాడిపత్రి శ్రావణ్ కార్యకర్తలు పాల్గొన్నారు.





# సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదు

## యువ వికాసం ఎంపికలకు అది వర్తించదు: భట్టి



ఈ న్యూస్: రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపికకు సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. నిరుద్యోగులకు వరంగా రూపొందించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2 నుంచి అమలు చేస్తామని తెలిపారు. ఈ పథకం లబ్ధిదారుల ఎంపికలో సిబిల్ స్కోర్ చూస్తారని కొన్ని సామాజిక మాధ్యమాల ద్వారా దుష్ప్రచారం జరుగుతోందన్నారు. ఈ ప్రచారాలను నిరుద్యోగులు నమ్మవద్దని సూచించారు. లబ్ధిదారుల ఎంపికకు సిబిల్ స్కోర్, ట్రాక్ రికార్డు, రికవరీ లాంటి అంశాలను పరిగణనలోకి తీసుకోరని స్పష్టం చేశారు. గతంలో ఎస్సీ, బీసీ, ఐటీడీఏ తదితర సంస్థల రుణాలు పొందిన వారు ఉన్నారని, రాజీవ్ యువ వికాసంలో కొత్త వారికి అవకాశం లభించాల్సి ఉందని భట్టి వెల్లడించారు.



## జై శంకర్‌కు భారీ ముప్పు, బుల్లెట్ ప్రూఫ్ కారుతో సెక్యూరిటీ పెంపు

ఈ న్యూస్: భారత్– పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. విదేశాంగ మంత్రి ఎస్. జై శంకర్ కు సెక్యూరిటీని భారీగా పెంచినట్లు సమాచారం. ఢిల్లీలోని ఆయన ఇంటి చుట్టూ భద్రతా బలగాలను భారీగా మోహరించినట్లు తెలుస్తోంది. అంతేకాక బుల్లెట్ ప్రూఫ్ కారుతో భద్రత కల్పించినట్లు సమాచారం.

## ఆపరేషన్ కగార్‌పై సీఆర్పీఎఫ్ డీజీ కీలక వ్యాఖ్యలు



ఈ న్యూస్: ఛత్తీస్ గఢ్ – తెలంగాణ సరిహద్దుల్లో మావోయిస్టుల ఏరివేత కొనసాగుతుందని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ జ్ఞానేంద్ర ప్రతాప్ సింగ్ తెలిపారు. ఆపరేషన్ కగార్ లో కర్రెగుట్టపై భారీగా ఆయుధాలు, రాకెట్ లాంచర్లు, గ్రెనేడ్ లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఇప్పటి వరకూ బీఎస్ఎఫ్ బలగాల కాల్పుల్లో 20 రోజుల్లో 31 మంది మావోయిస్టులు మృతి చెందారని ఆయన నిర్ధారించారు. వీరిలో 16 మంది మహిళలు ఉన్నట్లు తెలిపారు. కర్రెగుట్టలో దాదాపు 450 మందుపాతర్లు, 214 బంకర్లను గుర్తించి వాటిని ధ్వంసం చేశామన్నారు. బంకర్లలో దాచిపెట్టిన ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా బీఎస్ఎఫ్ దళాలు గతవారం ఆపరేషన్ కగార్ నిర్వహించాయి. కర్రెగుట్టల్లో ఉన్న మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా చేపట్టిన ఈ ఆపరేషన్ కగార్ లో ఇరు వర్గాల మధ్య హోరాహోరీగా కాల్పులు జరగగా పదుల సంఖ్యలో మావోయిస్టులు మరణించారు. అధికారికంగా 20 మంది మరణించారని చెబుతున్నా.. సంఖ్య ఇంకా ఎక్కువే ఉండవచ్చన్న అనుమానాలు ఉన్నాయి. మరోవైపు తాము శాంతి చర్చలకు సిద్ధమని, కేంద్రం నుంచి స్పష్టత రావాల్సి ఉందంటూ మావోయిస్టు కేంద్రకమిటీ బుధవారం ఒక లేఖ కూడా విడుదల చేసింది. మరి కేంద్రం శాంతి చర్చలకు ఓకే చెప్తుందో, మావోయిస్టుల ఏరివేతే లక్ష్యమంటుందో తెలియాల్సి ఉంది.

# దమ్ముంటే ఎన్నికలు పెట్టండి



## మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి

ఈ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టాలని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితారెడ్డి సవాల్ విసిరారు. మహేశ్వరం నియోజకవర్గంలోని జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ప్రజలకు తప్పుడు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్కటీ నెరవేర్చలేదని ధ్వజమెత్తారు. ప్రజల సమస్యలను పూర్తిగా విస్మరించారన్నారు. ప్రజలకున్న ఇబ్బందులను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల్లోకి వెళ్లి సమాధానం చెప్పే దమ్మూ ధైర్యం లేదన్నారు. ధైర్యం లేకనే లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించకుండా వాయిదా వేస్తూ వస్తున్నారన్నారు. ఎన్నికలు పెడితే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాల ద్వారా ప్రజలకు ఆర్థిక భరోసా అందించామన్నారు. మహిళల జీవితాల్లో వెలుగు నింపే ప్రయత్నం చేశామన్నారు. ఇప్పటికీ ప్రజల సంక్షేమమే మా ప్రథమ లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.కల్యాణలక్ష్మితోపాటు తులం బంగారం ఇస్తామని ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. మహిళలకు ఇస్తామన్న 2500 రూపాయలు ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలన్నారు. కేసీఆర్ కిట్లు కూడా రాకుండా చేశారని ఆమె ఆరోపించారు. కార్యక్రమంలో బాలాపూర్ తహసీల్దార్ ఇందిరాదేవి, జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట్‌రామ్, మాజీ చైర్మన్ అబ్దుల్, మాజీ కౌన్సిలర్లు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్యాంగ్ రేప్ మృగాళ్లకు మరణించే వరకు జైల్

ఈ న్యూస్: చదువుకుంటున్న విద్యార్థినులు, తమ సన్నిహిత మహిళలు, యువతులను పొల్లాచ్చి శివారులోని గెస్ట్ హౌస్‌కు తీసుకెళ్లి వారిని బలవంతంగా వాడుకున్నారు. రాష్ట్రంలో పెను సంచలనం సృష్టించడమే కాదు, రాజకీయ దుమారానికి ఈ వ్యవహారం దారి తీయడంతో తొలుత పొల్లాచ్చి పోలీసులు, ఆ తర్వాత సీబీసీఐడీ పోలీసులు కేసును విచారించారు. చివరకు సీబీఐ రంగంలోకి దిగింది. గ్యాంగ్ రేప్‌లకు పాల్పడుతూ యువతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కోయంబత్తూరు, పొల్లాచ్చికి చెందిన తిరునావుక్కరసు(25), శబరిరాజన్(25), సతీష్(28), వసంత కుమార్(27), మణివణ్ణన్ (28), హెరన్‌పాల్(29), బాబు (27), అరులానందం(34), అరుణ్‌కుమార్‌లను అరెస్టు చేశారు. కేసు విచారణను ముగించిన న్యాయమూర్తి నందినీ దేవి మంగళవారం తీర్పు వెలువరించారు. నిందితులకు మరణించే వరకు జైలు శిక్ష అని ప్రకటించారు. ఈ సమయంలో నిందితులు తీవ్ర కలవరంలో పడ్డారు. కోర్టు పరిసరాలలో భద్రతను కట్టుదిట్టం చేసి పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు. బాధితులైన ఎనిమిది మంది యువతులకు రూ.85 లక్షలు నష్ట పరిహారం అందజేయాలని ఆదేశించారు.



సమగ్ర వేదిక



కల్నల్ సోఫియా ఖురేషిపై వివాదాస్పద ప్రకటన చేసినందుకు మంత్రి విజయ్ షాపై చర్యలు తీసుకోవాలని బీజేపీ సీనియర్ నాయకురాలు, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఉమాభారతి డిమాండ్ చేశారు. "విజయ్ షా ని మంత్రి పదవి నుంచి తొలగించాలి, అతనిపై వెంటనే ఎఫ్ఎస్ఐఆర్ నమోదు చేయాలి, ఎందుకంటే మొత్తం దేశానికి అవమానం తెచ్చాడు" అని ఆమె X లో పేర్కొన్నారు.

# తెలంగాణలో వృద్ధుల కోసం డే కేర్ సెంటర్లు

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అలర్ట్. వృద్ధుల కోసం డే కేర్ సెంటర్లు కూడా ప్రారంభం కాబోతున్నాయి. ఈ మేరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కసరత్తులు చేస్తోంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వృద్ధుల కోసం ప్రతి జిల్లాలో.... ఒక డే కేర్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఒంటరితనం అలాగే తీవ్ర అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న వారి కోసం ఈ నిర్ణయం... తీసుకుంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. వృద్ధుల కాలక్షేపం కోసం ఇండోర్ గేమ్స్ కూడా ఆడించబోతోంది. అలాగే.. యోగ, పుస్తకాలు, కథలు, మెడిటేషన్ చేసుకునేందుకు... వెసులుబాటు కల్పించేందుకు.. ఈ డే కేర్ సెంటర్లను తెరపైకి తీసుకువచ్చారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు పది లక్షల వరకు సీనియర్ సిటిజన్స్ ఉన్నట్లు లెక్కల్లో తేల్చింది. అందుకే వాళ్ళందరి కోసం... ఈ కొత్త స్కీం తీసుకురాబోతోంది రేవంత్ రెడ్డి. దీంతో సీనియర్ సిటిజన్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# రాజ్యాంగమే అత్యున్నతం

15.05.2025
ఈ సంపాదకీయం



"దేశంలో ఎవరు అత్యున్నతులు కాదు... రాజ్యాంగమే శాసించే శక్తి" అనే సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ వ్యాఖ్యలు ఈ రోజుల్లో అపార ప్రాధాన్యం సంతరించుకున్నాయి. పార్లమెంటు చట్టాలు చేస్తుంది, న్యాయవ్యవస్థ తీర్పులు ఇస్తుంది, ప్రభుత్వం పాలనను నడుపుతుంది — కానీ వీటన్నిటికి మూలంగా ఉండేది, దిశానిర్దేశం చేసేది భారత రాజ్యాంగమే. ఇటీవల పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై స్పందిస్తూ దేశం ఒకటిగా మౌనం విడిచి మాట్లాడాలి అన్న ఆయన మాటలు, న్యాయవ్యవస్థ తన సామాజిక బాధ్యతను ఎలా భావిస్తున్నదీ వెల్లడించాయి. సుప్రీంకోర్టు తరపున వీరమరణం పొందినవారికి నివాళులు అర్పించడం, ఉగ్రవాదాన్ని ఖండించడమూ న్యాయవ్యవస్థ ప్రజలతో ఉన్న అనుబంధాన్ని, బాధ్యతను ప్రతిబింబిస్తాయి. తన రిటైర్మెంట్ తర్వాత పదవులపై ఆశలు లేవని ఆయన చేసిన స్పష్టం, ఒక న్యాయమూర్తి ధర్మాన్ని ఆచరణలో చూపించిన గొప్ప ఉదాహరణ. "గవర్నర్ పదవి వంటి రాజకీయ స్థానాలు నాకిష్టముండవు" అని తేల్చిచెప్పడం, న్యాయవ్యవస్థలో నైతికతకు కొత్త ప్రమాణాలు స్థాపిస్తుంది. జస్టిస్ గవాయ్ సీజేఐగా బాధ్యతలు చేపట్టబోతున్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు గమనార్హం. బౌద్ధ మతానికి చెందిన తొలి సీజేఐగా ఆయన రికార్డు సృష్టించబోతుండటం భారత రాజ్యాంగంలోని సమానత్వ సిద్ధాంతానికి జీవంత నిదర్శనం. భారత్‌లో న్యాయవ్యవస్థను సమూహప్రాతినిధ్యంతో బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆయన సూచించడమూ ఎంతో ముఖ్యం. న్యాయమూర్తుల ఆస్తుల బహిరంగ ప్రకటనలపై ఆయన స్వచ్ఛత వైఖరి, హైకోర్టులకూ ఈ సంస్కృతి విస్తరించాలన్న సూచన నిజంగా మార్గదర్శకంగా నిలుస్తుంది. కొలీజియం సిఫార్సులను కేంద్రం ఆలస్యంగా ఆమోదించడంపై ప్రశ్నలకు ఆయన నివారణం ఇవ్వకపోయినా, ఇది వ్యవస్థల మధ్య సమన్వయంపై ఉన్న ఉద్రిక్తతను ప్రతిబింబిస్తుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు న్యాయవ్యవస్థలో తగిన ప్రాతినిధ్యం లేకపోవడాన్ని రాజ్యాంగంలోని నియామక విధానాలకు సంబంధించిన పరిమితుల ద్వారా సమర్థించడమూ ఆలోచించాల్సిన విషయమే. అయితే, రాజ్యాంగమే మార్గదర్శకమైతే, సమాజంలో అన్ని వర్గాల ప్రాతినిధ్యాన్ని కూడ ప్రసారం చేసే మార్గాలు కూడా చర్చకు రావాలి. రాజ్యాంగాన్ని అత్యున్నత స్థాయిలో ఉంచే భవిష్యత్ న్యాయపాలకులు, పాలకులు, ప్రజాప్రతినిధులకి ఇదొక స్పష్టమైన బోధన. ఈ వ్యాఖ్యల ప్రభావం, భారత ప్రజాస్వామ్య పరిరక్షణలో దీర్ఘకాలిక మార్గదర్శిగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాజ్యాంగం... ఇది దేశాన్ని చక్కగా నడిపించే నిబంధనల గ్రంథం మాత్రమే కాదు. ఇది స్వేచ్ఛ, సమానత్వం, సాంఘీక న్యాయం, మతస్వేచ్ఛ, నైతికత, ప్రజల హక్కుల పరిరక్షణకు ఓ శాశ్వతమైన ధృవతార. ఈ రాజ్యాంగాన్ని పక్కనబెడితే, నిష్పాక్షిక న్యాయం పటాపంచలు అవుతుంది. శాసన వ్యవస్థ, న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థలు పరస్పర సమతుల్యతను కోల్పోతాయి. అధికారం వున్నవారు తాము కోరినట్లు వ్యవస్థలను మలచుకుంటే, ప్రజాస్వామ్య నిర్మాణం కూలిపోతుంది. అసలైన ప్రజా ప్రతినిధిత్వం లేకుండా పాలకులు పెరగడం, ప్రజల మౌలిక హక్కులు హరించబడటం, భయభ్రాంతులతో కూడిన పాలన ఏర్పడటం మొదలవుతాయి. రాజ్యాంగం లేకుండా దేశాన్ని నడిపించే అనుభవం మనకు Emergency (1975-77) కాలంలో కలిగిన భయానక అనుభవాన్ని తలపించక మానదు. నియంతత్వ పాలన, మీడియాపై నియంత్రణ, విపక్షాల దమనకాండలే ప్రధానంగా మారతాయి. రాజ్యాంగం లేని పాలన అనేది అణు బాంబు వలె — బయట నుండి అదృష్టవశాత్తూ మౌనంగా కనిపించినా, లోపల మాత్రం నాశనం ఖాయంగా ముసురుకుంటూ ఉంటుంది. మతం, భాష, కులం పేరుతో చీలికలు పెరిగే ప్రమాదం, పాలనలో అసమానతలు పెరగడం, సామాజిక శాంతి చెదరడం, ఉద్యమాల రూపంలో తిరుగుబాట్లు తలెత్తడం వంటి తీవ్ర పరిణామాలు సంభవిస్తాయి. న్యాయవ్యవస్థ పట్ల ప్రజల్లో నమ్మకం పోతే, వారు తగిన తీర్పుల కోసం కాకుండా హింస కోసం మొగ్గు చూపే పరిస్థితి వస్తుంది. విద్య, ఆరోగ్య రంగాల్లో రాజ్యాంగబద్ధ హక్కులు క్షీణిస్తాయి. పేదలకు కనీస జీవిత గౌరవం దక్కదు. అటువంటి రాజ్యంలో అభివృద్ధి కూడా కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితమవుతుంది. అంతర్గత సంక్షోభాలతో దేశం అభివృద్ధి మార్గం నుంచి వదిలిపోతుంది. ఇది మానవ హక్కులకే కాక, దేశ భద్రతకూ పెద్ద ప్రమాదం. ప్రజాస్వామ్యాన్ని మనుగడ కొనసాగించాలంటే, రాజ్యాంగానుసారంగా వ్యవస్థలు పనిచేయాలి. నైతికత, బాధ్యత, జవాబుదారీతనం అవసరం. ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు, స్వేచ్ఛగా ఓటేయగల స్వాతంత్ర్యం, వివిధ అభిప్రాయాలు ఉండే సమాజం — ఇవన్నీ రాజ్యాంగ బలపరిచే విలువలే. వాటిని మనం కోల్పోతే, మన దేశం పేరు 'లోకతంత్రం' అయినా వాస్తవం మాత్రం 'నియంతృత్వం' అవుతుంది. అందుకే ప్రజలకూ, ప్రభుత్వాలకూ, పాలకులకూ రాజ్యాంగం పట్ల గౌరవం ఉండాలి. అది కేవలం పుస్తకాల్లో కాదు, జీవన విధానంలో ప్రతిఫలించాలి. అప్పుడే మన దేశ భవిష్యత్తు వెలుగుల బాటలో నడుస్తుంది.



రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుని మూల బాధ్యత. ఇది కేవలం ప్రభుత్వ వ్యవస్థల పని కాదు. న్యాయాన్ని గౌరవించడం, హక్కులతో పాటు బాధ్యతలను తెలుసుకోవడం, వివిధతలో ఏకతను నిలుపుకోవడం ద్వారా పౌరులు రాజ్యాంగాన్ని బలపరచవచ్చు. దేశ ప్రజాస్వామ్య భవిష్యత్తు, పౌరుల చైతన్యంపై ఆధారపడి ఉంటుంది.

- సఫీఉల్లా పార్వాజ్
ఎడిటర్ ' ఈ న్యూస్ '

# కెనడా విదేశాంగ మంత్రిగా భారత బిడ్డ

కెనడాలో జరిగిన ఫెడరల్ ఎన్నికల్లో లిబరల్ పార్టీ మరోసారి ఘన విజయం సాధించి అధికారాన్ని దక్కించుకుంది. పార్టీ అధినేత మార్క్ కార్నీ మరోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ క్రమంలోనే మంత్రివర్గ పునర్నిర్మాణంలో భాగంగా అనితా ఆనంద్‌ను విదేశాంగ మంత్రిగా నియమించారు. అయితే ఆమె భారత సంతతికి చెందిన వ్యక్తి కావడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. ఈ అరుదైన ఘనత రెండోసారి కూడా సాధించడం పట్ల ఆమెను అభినందిస్తున్నారు. కేంద్ర మంత్రి ఎస్. జైశంకర్ సహా పలువురు భారతీయ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా విషెస్ తెలియజేశారు. దీంతో అనితా ఆనంద్ గురించి మన వాళ్లంతా తెగ వెతికేస్తున్నారు. 1967 మే 20న నోవాస్కోటియా లోని కెంట్‌విల్లేలో జన్మించారు అనితా ఆనంద్. ఆమె తమిళ, పంజాబీ మూలాల కలిగిన కుటుంబానికి చెందినవారు. తల్లి సరోజ్ దౌలత్‌రామ్ అనస్తీషియాలజిస్ట్ కాగా, తండ్రి సుందరం వివేక్ జనరల్ సర్జన్. ముగ్గురు సోదరీమణుల్లో పెద్దదైన అనితకు గీత, సోనియా అనే ఇద్దరు చెల్లెల్లు ఉన్నారు. 1985లో ఒంటారియోకి వెళ్లిన అనిత.. రాజకీయ శాస్త్రంలో డిగ్రీ సాధించారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుంచి న్యాయ శాస్త్రంలో ఆనర్స్ డిగ్రీ, ఆ తర్వాత డల్హౌసీ, టొరంటో యూనివర్సిటీల నుంచి న్యాయశాస్త్రంలో బాచిలర్స్, మాస్టర్స్ పూర్తిచేశారు. లాయర్‌గా ఎన్నో సంవత్సరాలు పనిచేశారు. 1995లో జాన్ నోల్టన్ అనే న్యాయవాదిని అనితా ఆనంద్ వివాహం చేసుకున్నారు. వారికి నలుగురు పిల్లలు ఉన్నారు. ప్రస్తుతం ఆమె కుటుంబంతో కలిసి ఓక్‌విల్లేలో నివసిస్తున్నారు. అనితా ఆనంద్ రాజకీయంగా ఇప్పటికే విశేష అనుభవం పొందారు. 2019లో కెనడా ఫెడరల్ క్యాబినెట్‌లో పనిచేసిన మొదటి హిందూ మహిళగా సైతం గుర్తింపు పొందారు. 2019 నుంచి 2021 వరకు పబ్లిక్ సర్వీసెస్, ప్రొక్యూర్‌మెంట్ మినిస్టర్‌గా పనిచేశారు. అంతే కాకుండా ఆమె కెనడా రక్షణ మంత్రిగా ఉన్న సమయంలో ఉక్రెయిన్‌కు ఆర్థిక ప్యాకేజీని ప్రకటించారు. సాయుధ దళాల్లో లైంగిక వేధింపుల్ని అరికట్టి కొత్త సంస్కరణలు తీసుకొచ్చినందుకుగానూ పలు పురస్కారాలు అందుకున్నారు.ఇక



ఇప్పుడు విదేశాంగ శాఖ మంత్రిగా నియమితులయ్యారు. అంతకు ముందు ఆ స్థానంలో మెలానీ జోలీ బాధ్యతలు స్వీకరించారు. అలానే అనితా అనంద్ గతంలో రక్షణ మంత్రిగానే కాకుండా పలు కీలక మంత్రిత్వ శాఖలను కూడా నిర్వహించారు. మరోవైపు ప్రమాణ స్వీకారం సందర్భంగా అనితా ఆనంద్ భగవద్గీతపై చేయి ఉంచి ప్రమాణం చేశారు. గతంలో సైతం ఆమె ఇలానే వ్యవహరించి ప్రశంసలు అందుకున్నారు. అంతే కాకుండా ఎక్స్ వేదికగా.. కెనడా విదేశాంగ మంత్రిగా నియమించబడటం గౌరవంగా భావిస్తున్నానని రాసుకొచ్చారు. ప్రధాన మంత్రి మార్క్ కార్నీ నేతృత్వంలో కెనడియన్లకు సురక్షితమైన ప్రపంచాన్ని నిర్మించేందుకు కృషి చేస్తామని రాసుకొచ్చారు.

# వేసవిలో తరగతులపై మీకెందుకు బాధ - హై కోర్టు ఆగ్రహం

పలు కాలేజీలు వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్నాయంటూ ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలుచేసిన న్యాయవాది బందెల క్రాంతికుమార్, ఆయన న్యాయవాది సీఆర్ సుకుమార్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. 'వేసవి సెలవుల్లో ఏ కాలేజీలు తరగతులు నిర్వహిస్తున్నాయి? వాటిని ప్రతివాదులుగా చేర్చడానికి భయం ఎందుక'ని ప్రశ్నించింది. వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహించడం వల్ల బాధితులు ఉంటే వారే కోర్టుకు వస్తారు. వారికి లేని బాధ మీకెందుకు? వాళ్లు తమ జీవితాలు బాగుపడాలని ఇష్టపూర్వకంగా తరగతులకు వెళ్తుండవచ్చ'ని పేర్కొంది. ఈ పిటిషన్ వేయడానికి పిటిషనర్‌కు ఉన్న అర్హత ఏమిటని ప్రశ్నించింది. ఇష్టం వచ్చినట్లు ప్రసంగాలు చేయడానికి ఇది రాజకీయ వేదిక కాదని, కోర్టుకు సమాధానం చెప్పేటప్పుడు మర్యాదలు పాటించాలని హితవు పలికింది.



# ఏపీ మంత్రి నారా లోకేష్ కు ప్రమోషన్!

సీఎం చంద్రబాబు నాయుడు కుమారుడు, ఏపీ మంత్రి నారా లోకేష్ కు బంపర్ ఆఫర్ తగిలేలా కనిపిస్తోంది. ఆయనకు ప్రమోషన్ ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు నాయుడు సిద్ధమైనట్లు వార్తలు వినిపిస్తున్నాయి. టిడిపి పార్టీలో నారా లోకేష్ మార్కు ఉండేలా... సీఎం చంద్రబాబు నాయుడు ప్రయత్నాలు చేస్తున్నారని అంటున్నారు. ఇందులో భాగంగానే.. టిడిపి పార్టీలో ఓ నిర్ణయాత్మక పదవి ఇచ్చేలా ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. ఈ నెల మహానాడు లోనే ఈ పదవి ఇచ్చేందుకు రంగం సిద్ధం చేశారట. ప్రస్తుతం తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శిగా నారా లోకేష్ ఉంటున్న సంగతి తెలిసిందే. కొత్తగా ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ గా పదవి క్రియేట్ చేసి.. నారా లోకేష్ కు బాధ్యతలు ఇవ్వబోతున్నారని సమాచారం అందుతుంది. ఈ మేరకు న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇది ఇలా ఉండగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టీడీపీ మహానాడు మూడు రోజుల పాటు జరగాలని ఉంది. మే 27, 28, 29 తేదీలలో కడప జిల్లాలో మినీ మహానాడు నిర్వహించబోతున్నారు.



## దసరా లోగా ఆ ఎన్నికలు.. ఏపీ మంత్రి కీలక ప్రకటన!



ఈ న్యూస్: ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో మరో ఎన్నికల నిర్వహణకు కూటమి సర్కార్ సిద్ధమవుతోంది. ఇందులోనూ నెగ్గి సత్తా చాటుకోవాలని కూటమి పార్టీలు ఉవ్విళ్లూరుతున్నాయి. ఈ మేరకు ఎన్నికల నిర్వహణపై బుదవారం మంత్రి సవిత కీలక ప్రకటన చేశారు. దసరా లోగా ఈ ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు ఆమె ప్రకటించారు. రాష్ట్రంలో చేనేత సహకార సంఘాల బలోపేతానికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారని మంత్రి సవిత వెల్లడించారు. దీనిలో భాగంగా సహకార సంఘ ఎన్నికలు నిర్వహించడానికి కూటమి ప్రభుత్వం సమాయత్తమవుతోందన్నారు. దసరాలోగా చేనేత సహకార సంఘ ఎన్నికలు నిర్వహించనున్నామన్నారు. నూతన చేనేత సహకార సంఘాల ఏర్పాటుతో పాటు నిద్రావస్థలో ఉన్న సంఘాలను క్రియాశీలకంగా పనిచేసేటట్లు చర్యలు తీసుకుంటున్నామన్నారు. చేనేతలకు త్వరలో హెల్త్ ఇన్స్యూరెన్స్ అమలు చేయనున్నామన్నారు. చేనేతల సంక్షేమానికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని, చేనేత దుస్తుల అమ్మకాలు పెంచేలా కేంద్ర ప్రభుత్వ సహకారంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విజయవాడలోని ఓ ప్రైవేటు కన్వెన్షన్ సెంటర్ లో రాష్ట్రంలో నలుమూలల నుంచి వచ్చిన నేతన్నలతో మంత్రి సవిత భేటీ అయ్యారు. చేనేత రంగ అభివృద్ధికి సూచనలు, ఎదుర్కొంటున్న సమస్యలను వారిని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందజేస్తున్నామన్నారు. నూతన డిజైన్ల తయారీలో శిక్షణ ఇస్తున్నామన్నారు. తయారైన ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించేలా ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మినీ కస్టర్లు, మెగా క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని, నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకొచ్చామని తెలిపారు. 50 ఏళ్లు నిండిన నేతన్నలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం 92,724 మందికి రూ.4 వేల పెన్షన్ ఇస్తున్నామన్నారు. ప్రస్తుతం నేతన్నల నుంచి ఆప్కో ద్వారా ఆరు నెలలకోసారి దుస్తులు కొనుగోలు చేస్తున్నామన్నారు. ఇకపై మూడు నెలలకోసారి దుస్తులు కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. నేతన్నలకు బకాయిలను కూడా విడతలవారీగా చెల్లించున్నామన్నారు. త్రిఫ్ట్ పథకం కింద కేటాయించిన రూ.5 కోట్లను కూడా త్వరలోనే విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఉపాధి కల్పనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. ఈ పార్కుల్లో యూనిట్ల స్థాపనకు నేతన్నలకే పెద్దపీట వేస్తున్నామన్నారు. వర్క్ షెడ్ల ఏర్పాటుకు చేయూతనందిస్తున్నామన్నారు. ఇళ్ల నిర్మాణాల్లో చేనేతలకు అదనంగా రూ.50 వేలు అందజేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. హైదరాబాద్ లో ఉన్న ఎన్.హెచ్.డి.ఎస్. రీజనల్ కార్యాలయం విజయవాడలో ఏర్పాటు చేసేలా సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లనున్నామన్నారు. 90 శాతం సబ్సిడీతో ఆధునిక పనిముట్లు అందజేస్తామని, సీఎం చంద్రబాబుతోనే చేనేతలకు స్వర్ణయుగమని మంత్రి సవిత తెలిపారు. చేనేత దుస్తులకు మరింత ప్రాచుర్యం కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు త్వరలో ఓ నిర్ణయం తీసుకోనున్నాయన్నారు. రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు వారంలో ఒకరోజు చేనేత దుస్తులు తప్పనిసరిగా ధరించేలా రెండు ప్రభుత్వాలు త్వరలో ఓ పిలుపునివ్వనున్నట్లు మంత్రి వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లో చేనేత రంగానికి నిధులు కేటాయింపు పెంచేలా సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లనున్నామన్నారు.

## కొత్త హెలికాప్టర్ కొనుగోలుకు సిద్ధమైన చంద్రబాబు ప్రభుత్వం !



ఈ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కీలక నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఏపీ ప్రభుత్వం కోసం కొత్త హెలికాప్టర్ కొనుగోలు చేసేందుకు... చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. ఈ హెలికాప్టర్ సీఎం చంద్రబాబుతో పాటు ఇతర మంత్రులు కూడా వినియోగించుకునేలా... ప్లాన్ చేస్తున్నారు. కొత్త హెలికాప్టర్ మోడల్ ఎంపిక కోసం కమిటీని కూడా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఏ మోడల్ కొనుగోలు చేయాలి.. ఎంత ధర పెట్టాలి..? అనే వివరాలపై... ఈ కమిటీ దిశా నిర్దేశం చేస్తుంది. ఫైనల్ నివేదికను సీఎం చంద్రబాబు నాయుడుకు ఇచ్చిన తర్వాత.. హెలికాప్టర్ కొనుగోలు చేయనుంది ప్రభుత్వం. అయితే చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కొత్త హెలికాప్టర్ కొనుగోలు చేస్తుందన్న వార్త బయటకు రావడంతో వైసిపి నేతలు రెచ్చిపోతున్నారు. ఆదాయం లేదంటూనే హెలికాప్టర్ అవసరమా అంటున్నారు.

## టీడీపీని కాదని బీజేపీలో చేరిన వైసీపీ ముస్లిం ఎమ్మెల్సీ!



ఈ న్యూస్: ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా ఎంపికై ఆ తర్వాత శాసనమండలి డిప్యూటీ ఛైర్ పర్సన్ కూడా పనిచేసిన జకియా ఖానం అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఇవాళ ఒకే రోజు ఆమె రెండు సంచలనాలు రేపారు. ఇందులో ఒకటి ఇన్నాళ్లూ తాను పనిచేసిన వైసీపీకి ఇప్పుడు అకారణంగా గుడ్ బై చెప్పడం అయితే టీడీపీలో చేరడానికి బదులు బీజేపీలో చేరిపోవడం మరొకటి. దీంతో ఏపీ రాజకీయాల్లో ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. వైసీపీ తరపున తొలిసారి ఎమ్మెల్సీ అయిన కడప జిల్లా నేత జకియా ఖానంకు ఆ పార్టీ శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ కూడా చేసింది. జగన్ సోషల్ ఇంజనీరింగ్ లో భాగంగా ఆమెకు ఈ పదవి దక్కింది. అయితే రాష్ట్రంలో ప్రభుత్వం మారగానే ఆమె వైసీపీకి దూరం కావడం ప్రారంభించారు. అదే సమయంలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ను కలిశారు. వారితో సన్నిహితంగా మెలగడం మొదలుపెట్టారు. దీంతో ఆమె టీడీపీలో చేరడం ఖాయమని అంతా భావించారు. కానీ అక్కడే ట్విస్ట్ ఎదురైంది. టీడీపీలో చేరతారని భావించిన మండలి డిప్యూటీ ఛైర్ పర్సన్ జకియా ఖానం ఇవాళ అనూహ్యంగా బీజేపీలో చేరిపోయారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి సమక్షంలో ఆమె కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. దేశంలో ముస్లిం వర్గాలు బీజేపీకి క్రమంగా దూరమవుతున్న వేళ జకియా ఖానం ఇలా అనూహ్యంగా కాషాయ పార్టీలో చేరడం రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి మాట్లాడుతూ.. బీజేపీ నినాదం సబ్ కే సాత్.. సబ్ కా వికాస్ అన్నారు. తమ పార్టీలో కుల మతాలకు తావు లేదని తెలిపారు. ఇది బీజేపీ మూల సిద్ధాంతం అన్నారు. శాసన మండలి వైస్ ఛైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేసి జకియా ఖానమ్ బీజేపీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. మైనార్టీలకు బీజేపీపై ఉన్న ప్రేమ, విశ్వాసం జకియా ఖానమ్ చేరికతో మరోసారి రుజువైందన్నారు. మరోవైపు జకియా ఖానం ఇలా టీడీపీని కాదని బీజేపీలో చేరడం వెనుక కూటమి వ్యూహాలు ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కడప జిల్లాకు చెందిన ఈ ముస్లిం ఎమ్మెల్సీని తమవైపుకు తిప్పుకోవడం ద్వారా బీజేపీ ముస్లింలకు వ్యతిరేకం కాదన్న సంకేతాలు పంపడం కాషాయ పార్టీ ఉద్దేశంగా కనిపిస్తోంది. ఎలాగో మండలి డిప్యూటీ ఛైర్మన్ పదవీకాలం ముగుస్తున్న తరుణంలో బీజేపీకి ఆ పదవి ఇచ్చేందుకు వీలుగా జకియా ఖానంను ఇలా తమ పార్టీలో చేర్చుకున్నట్లు కనిపిస్తోంది.

## టీడీపీ కీలక నిర్ణయం –ఒక పదవిలో 3 పర్యాయాలే

ఈ న్యూస్: లుగుదేశం పార్టీ ఓ కీలక నిర్ణయం తీసుకుంది. ఒకే పదవిలో మూడు సార్లు కంటే ఎక్కువ సార్లు ఉండరాదని టీడీపీ నిర్ణయం తీసుకుంది. టీడీపీలో ఒకే పదవిలో 3 సార్లు కంటే ఎక్కువ సార్లు ఉండరాదని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీసుకొచ్చిన ప్రతిపాదనకు టీడీపీ పొలిట్ బ్యూరో ఆమోదం తెలిపింది. టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు అధ్యక్షతన బుధవారం మంగళగిరిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో పొలిట్ బ్యూరో సమావేశం జరిగింది. దీనికి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులంతా హాజరయ్యారు. అనంతరం ఆ పార్టీ తీసుకున్న నిర్ణయాలను సీనియర్ నాయకుడు, మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. మూడు పర్యాయాలు లేదా ఆరేళ్లుగా ఉన్న టీడీపీ మండల పార్టీ అధ్యక్షులను, మార్చాలని, వారికి ఆ పై స్థాయి పదవులు లేదా వాటికి సమానమైన పదవులు కేటాయించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు..



ఒంగోలులో హత్యకు గురైన టీడీపీ నేత, మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ప్రధాన సూత్రధారి ఆళ్ల సాంబయ్య సహా 9 మంది నిందితులను అరెస్టు చేశారు. "రాజకీయ కక్షలతో పాటు ఇసుక వ్యవహారంలోనూ సాంబయ్యతో వీరయ్య చౌదరికి విభేదాలున్నాయి. ఈ నేపథ్యంలో కిరాయి వ్యక్తుల సాయంతో వీరయ్యచౌదరిని చంపేశారు," అని పోలీసులు తెలిపారు. ఏప్రిల్ 22వ తేదీన ఈ హత్య జరిగింది.

ప్రాంతీయం

# మావోల ఏరివేతలో విజయం సాధించాం



మావోయిస్టుల ఏరివేతలో చారిత్రాత్మక విజయం సాధించినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఛత్తీస్‌గఢ్–తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో నిర్వహించిన "ఆపరేషన్ బ్లాక్‌ఫారెస్ట్"లో 31 మంది మావోయిస్టులను భద్రతా బలగాలు హతమార్చడంపై ఎక్స్ ట్విట్టర్ వేదికగా అమిత్ షా స్పందించారు. కర్రెగుట్టలు ఒకప్పుడు మావోల రాజ్యంగా ఉండేవని, ఇప్పుడు మన త్రివర్ణ పతాకం సగర్వంగా ఎగురుతోందని తెలిపారు. 21 రోజుల్లోనే భద్రతా బలగాలు ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశాయని ప్రశంసించారు. 2026 మార్చి కల్లా నక్సలిజాన్ని సమూలంగా నిర్మూలిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఒకప్పుడు కర్రెగుట్టలు మావోలకు నిలయంగా ఉండేది. వ్యూహాలు, ఫైటర్లకు శిక్షణా కేంద్రంగా ఉండేది. అలాంటి కర్రెగుట్టలో 21 రోజుల పాటు భద్రతా బలగాలు అతిపెద్ద ఆపరేషన్ చేపట్టి విజయం సాధించాయి. బలగాలను చూస్తుంటే సంతోషంగా ఉందని.. మిమ్మల్ని చూసి దేశం గర్విస్తోందని అమిత్ షా ప్రశంసించారు. మావోయిస్టులను ఎంతో ధైర్యంగా ఎదుర్కొని పోరాడిన సెంట్రల్ రిజర్వ్ ఫోర్స్, ఛత్తీస్‌గఢ్ పోలీస్ స్పెషల్ టాస్క్ ఫోర్స్, జిల్లా రిజర్వ్ గార్డ్‌లకు అభినందనలు తెలియజేశారు.



# విక్రమ్ రావు మృతి జర్నలిస్టు ఉద్యమానికి తీరనిలోటు





## టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ నేత విక్రమ్ రావుకు అక్షర నివాళి

ఈ న్యూస్–కరీంనగర్: ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్( ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ అధ్యక్షులు కె.విక్రమ్ రావు మృతి జర్నలిస్టు ఉద్యమానికి తీరనిలోటని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఫెడరేషన్ కార్యాలయంలో టిడబ్ల్యూజేఎఫ్ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విక్రమ్ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు మాట్లాడుతూ.. తెలుగు వారైన విక్రమ్ రావు జర్నలిజంలో దాదాపు నలభై ఏళ్లుగా అనేక హోదాల్లో పని చేసి జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతున్నారని అన్నారు. ఆయన ఎప్పటికప్పుడు జాతీయ స్థాయిలో వర్కింగ్ జర్నలిస్టుల గొంతుకను బలంగా వినిపించారన్నారు. సామాజిక అంశాలకు సంబంధించిన అనేక సమస్యలను ఆయన బహిర్గతం చేశారన్నారు. ఇంగ్లీష్, హిందీ అన్ని భాషలపై అపారమైన పట్టు కలిగిన కె. విక్రమ్ రావు దేశంలోని ప్రధాన మీడియా సంస్థల్లో పనిచేశారన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ నాయకుడుగా, అధ్యక్షుడుగా నలభై ఏళ్లు దేశవ్యాప్తంగా జర్నలిస్టుల ఉద్యమాన్ని విస్తరించి జర్నలిస్టులను జాగృతం చేశారన్నారు. జర్నలిస్టు సమస్యలపై దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న విక్రమరావు మరణం జర్నలిస్టు ఉద్యమానికి తీరని లోటన్నారు. ఆయనకు పలవురు జర్నలిస్టు నేతలు అక్షర నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు, జిల్లా ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నరేందుల ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు గాదె కరుణాకర్ రావు, జర్నలిస్ట్ నాయకులు శంకర్ రెడ్డి, గుండి కిరణ్, సురేష్, సుదర్శన్ రెడ్డి, రాజశేఖర్, సాయిల్ల దీక్షిత్, అక్కి అనిల్ కుమార్, నరేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అరుణ్ డాక్టర్ భవిష్య యాదవ్ పెల్లిరోజు సందర్భంగా మజ్జిగ పంపిణీ

ఈ న్యూస్ మునగాల (తోకల సైదులు): బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య తనయుడు బీసీ యువ నేత బిసి విద్యార్థి సంఘం జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ ర్యాగ అరుణ్ డాక్టర్ భవిష్య యాదవ్ పెళ్లిరోజు సందర్భంగా బిసి విద్యార్థి సంఘ ఆధ్వర్యంలో మునగాల మండలం ముకుందాపురంలోని ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో బీసీ ఉద్యమ నేత పచ్చిపాల రామకృష్ణ యాదవ్ అనాథలు వృద్ధులకు మజ్జిగ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం 40 సంవత్సరాలుగా పోరాటం చేసి పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ గురుకులాలు ఉద్యోగాల భర్తీ కోసమే ఎన్నో వేల పోరాటాలు చేశారని అలాంటి మహానుభావుడు ఉద్యమ వారసుడుగా డాక్టర్ ర్యాగ అరుణ్ గారు తండ్రి ఉద్యమానికి బాసటగా ఎంతోమంది పేద విద్యార్థులు సంక్షేమం కోసం వారి విద్య కోసం కృషి చేశారని పేదలు సమస్యలపై ఎప్పుడు వెళ్ళినా నేనున్నాను అంటూ సహాయం చేసే గుణం ఉన్న యువ నాయకుడని వారికి భవిష్యత్తులో ఎన్నో పదవులు రావాలని కోరుకుంటూ పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు



# టీపీసీసీకి మూడ్రోజుల్లో కొత్త కార్యవర్గం!

ఈ న్యూస్, హైదరాబాద్: టీపీసీసీ కొత్త కార్యవర్గ నియామకం ఓ కొలిక్కి వచ్చినట్టు సమాచారం. కాంగ్రెస్ అధిష్ఠానం రెండు, మూడు రోజుల్లో నూతన కమిటీని ప్రకటించే అవకాశముంది. బుధవారం ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత వ్యవహారాలు) కేసీ వేణుగోపాల్‌తో తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. కేసీ నివాసంలో సుమారు గంటసేపు జరిగిన సమావేశంలో టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, వివిధ కమిటీలకు సంబంధించిన ప్రతిపాదనలపై చర్చించారు. నామినేటెడ్ పదవుల్లో ఉన్న వారిని పార్టీ పదవుల్లో తీసుకోకూడదనే అంశంపై చర్చ జరిగినట్లు సమాచారం. ఒకవేళ తప్పనిసరి పరిస్థితుల్లో పార్టీ పదవుల్లోకి తీసుకుంటే.. వారిని నామినేటెడ్ పదవికి రాజీనామా చేయించాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఈ మేరకు ఇప్పటికే సిద్ధం చేసిన జాబితాపై తుది చర్చలు జరిగాయని.. 100 మందితో జంబో కార్యవర్గం ఏర్పాటు అవుతుందని తెలుస్తోంది.



# అలుగునూర్ సి.ఓ.ఇ ని బాలురకే కేటాయించాలి

## జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన టి జి పి ఏ రాష్ట్ర కమిటి



ఈ న్యూస్, కరీంనగర్: తిమ్మాపూర్ మండలం అలుగునూర్ సి ఓ ఇ బాల, బాలికల ఉమ్మడి గురుకుల పాఠశాల, కళాశాల గా 2007 లో ఏర్పడి నేటికి అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఈ కళాశాల బాలురు, బాలికలకు వేర్వేరు క్యాంపస్లు ఏర్పాటు చేసే కార్యాచరణ లో బాలురకు ఉత్తర జోన్ లో సి ఓ ఇ లేకుండా పోతుందనీ సి ఓ ఇ ప్రస్తుతం ఉన్న ఉమ్మడి సి ఓ ఇ ని బాలురకు కేటాంచాలి అని ఇట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీస్కోకెల్లాలని కలెక్టర్ ని కలిసి వినతి పత్రం అందజేసి అట్టి సమస్యపై వివరంచగా తెలుపగా సానుకూలంగా స్పందించి ప్రభుత్వం చేస్తుంది తీసుకువెళ్లి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఒకవేళ బాలురను వేరువేరు చోట్లకు ట్రాన్స్ఫర్ చేసే బదులుగా వారిని అక్కడే ఉంచి, చింతకుంట బాలికల గురుకులాన్ని సిఓఈ గా మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడిసె పవన్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ దార మధు, రాష్ట్ర విజ్ఞం ఫండ్ వింగ్ కన్వీనర్ కన్నూరి శ్రీశైలం, సిరిసిల్ల జిల్లా ఇంచార్జి నగునూరి చందు, పేరెంట్స్ కాశిపేట శ్రీకాంత్, సంపత్ పాఠశాల మరియు కళాశాల సి ఓ ఇ తల్లితండ్రులు పాల్గొన్నారు.



ఆపరేషన్ సింధూరు బీజేపీ రాజకీయం చేస్తోందని, దానిని పార్టీ బ్రాండ్గా మార్చడానికి ప్రయత్నం జరుగుతోందని కాంగ్రెస్ ఆరోపించింది. "మే 25న ప్రధానమంత్రి ఎన్డీఏ సీఎంల సమావేశాన్ని ఎందుకు నిర్వహిస్తున్నారు? ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఎందుకు సమావేశానికి రావడం లేదు? ఇది రాజకీయీకరణ కాదా?" అని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో జై హింద్ సభలను నిర్వహిస్తామన్నారు.



# నేటి నుంచి సరస్వతి నది పుష్కరాలు

ఈ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అలర్ట్. ఇవాల్టి నుంచి తెలంగాణ రాష్ట్రంలో సరస్వతి నది పుష్కరాలు ప్రారంభం కాబోతున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఈ సరస్వతి నది పుష్కరాలు జరుగుతాయి. ఈ జిల్లాలోని మహాదేవపూర్ కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద అంతర్వాహిని సరస్వతి నది పుష్కరాలు జరగనున్నాయి. ఇవాల్టి నుంచి.. ఈ పుష్కరాలు ఈనెల 26వ తేదీ వరకు జరుగుతాయి. 12 సంవత్సరాలకు ఒకసారి వస్తున్న ఈ పుష్కరాలను... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చాలా గ్రాండ్ గా నిర్వహిస్తోంది. ఇవాళ ఉదయం ప్రత్యేక పూజలతో ఈ పుష్కరాలను ప్రారంభించారు. ఇక ఇవాళ సాయంత్రం 4:30 గంటలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు... కాళేశ్వరం చేరుకొని పుష్కర స్నానం కూడా ఆచరిస్తారు. సీఎం రేవంత్ రెడ్డి దంపతులు వస్తున్న నేపథ్యంలో అక్కడ పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. అంతేకాదు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి కాళేశ్వరానికి బస్సులు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. 12 సంవత్సరాల తర్వాత పుష్కరాలు వస్తున్న నేపథ్యంలో జనాల తాకిడి ఎక్కువగా ఉండే ఛాన్సులు స్పష్టంగా కనిపిస్తున్నాయి.



## ఆర్టీసీలో ట్యాంపరింగ్ మోసం వెలుగులోకి సంచలన విషయాలు




ఈ న్యూస్: తెలంగాణ ఆర్టీసీ సంస్థలో మరో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. వికారాబాద్ జిల్లాలోని పరిగి బస్ డిపోలో వాహనాల ఇంజన్, ఛాసిస్ నంబర్ల ట్యాంపరింగ్ జరిగింది. ఈ వ్యవహారం స్థానికంగా కలకలం సృష్టించింది. ఈ మోసం ఆర్టీసీ సంస్థ ప్రతిష్టను దెబ్బతీసింది. గత సంవత్సరం అక్టోబర్‌లో సరైన పత్రాలు లేవని ఓ బోరుబండిని పోలీసులు సీజ్ చేశారు. పోలీసులు, రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా విచారణ చేసి వాహన యజమానిపై కేసు నమోదు చేశారు. బోరుబండిని సెక్యూరిటీ కోసం పోలీసులు పరిగి బస్ డిపోలో ఉంచారు. అయితే ఆర్టీసీ సిబ్బందికి కాసుల ఆశ చూపి గుట్టుచప్పుడు కాకుండా వాహన ఇంజన్ నంబర్, చేసిస్ నంబర్‌ను సదరు యజమాని మార్చివేశాడు. మార్చిన నంబర్ల ఆధారంగా కోర్టును తప్పుదోవ పట్టించి పోలీసులకు బండి రిలీజ్ ఆర్డర్ పంపినట్లుగా ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంలో పోలీసులు, ఆర్టీసీ డిపో మేనేజర్ దాట వేసే ధోరణిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయం బయటకు చెప్పడానికి రెండు శాఖల అధికారులు జంకుతున్నారు. అయితే ఈ ట్యాంపరింగ్ వ్యవహారం ఆర్టీసీ ఉన్నతాధికారులకు, ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌కు చేరింది. ఈ వ్యవహారంలో పోలీసుల తీరు పలు అనుమానాలకు తావిస్తోంది.

## ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై రాములునాయక్ ఫిర్యాదు

### ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు



ఈ న్యూస్: గ్రూప్-1 పరీక్షల్లో తన కోడలితోపాటు, తాను అవకతవకలకు పాల్పడినట్టు ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవానలి మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్టీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. ఏప్రిల్ 14న విలేకరుల సమావేశంలో పాడి కౌశిక్‌రెడ్డి గ్రూప్ -1 పరీక్షలు జరిగిన తీరుపై మాట్లాడారు. ఈ క్రమంలో రాములునాయక్ కోడలికి ఫస్ట్ ర్యాంక్ రావడం వెనక భారీ కుంభకోణం దాగి ఉన్నదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో తమ ప్రతిష్టకు భంగం కలగడంతోపాటు, తమపై నిరాధార ఆరోపణలు చేసిన కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని రాములునాయక్ సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీం తో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. కాగా, కౌశిక్‌రెడ్డి మాట్లాడింది బంజారాహిల్స్ పీఎస్ పరిధిలోకి రావడంతో బుధవారం కేసును ఇక్కడకు బదిలీ చేశారు.

## హెచ్‌సీయూ విధ్వంసంపై నేడు సుప్రీంకోర్టు విచారణ



ఈ న్యూస్: హెచ్‌సీయూలో 120 ఎకరాల్లో చెట్ల కూల్చివేత విధ్వంసంపై గురువారం సుప్రీం కోర్టు విచారణ చేయనుంది. చెట్ల కూల్చివేతకు సంబంధించి ఇటీవల సుప్రీం కోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని మే 15 వరకు పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా నేడు సుప్రీం కోర్టు విచారణ జరపనున్నది. హెచ్‌సీయూలో విధ్వంసానికి సంబంధించిన వివరాలన్నింటిని పరిశీలించడానికి ఏప్రిల్ 10న సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ హెచ్‌సీయూ విధ్వంసాన్ని పరిశీలించింది. అక్కడి విద్యార్థి సంఘాల నాయకుల అభిప్రాయాలు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, రాజకీయ నాయకుల ఒపీనియన్స్ సైతం సేకరించింది. కాగా, అక్కడ జరిగింది విధ్వంసమే.. చెట్లు, జంతువులకు తీవ్ర నష్టం వాటిల్లిందని నివేదికను ఏప్రిల్ 15న కమిటీ సుప్రీం కోర్టుకు సమర్పించింది. అదే రోజు ప్రభుత్వం కూడా నివేదిక ఇవ్వాలని సుప్రీం కోర్టు కోరింది. ఇదే సమయంలో మే 15 వరకు మీరు హెచ్‌సీయూ అడవుల్లో కూల్చిన చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని కోర్టు ప్రశ్నించింది. తెలంగాణ ప్రభుత్వం సరైన నివేదిక ఇవ్వాలని.. అలా ఇవ్వకపోతే సీఎస్‌ను జైలుకు పంపాల్సి వస్తుందని హెచ్చరించింది. చెట్లను నాటడానికి ఏ విధమైన పద్ధతులను అనుసరిస్తారో చెప్పాలంటూ సూచించింది. ఈ విషయంలో ప్రభుత్వం, సీఎస్‌ను ఎవరినీ కూడా ఉపేక్షించబోమని హెచ్చరించింది. ఈ క్రమంలో ప్రభుత్వం గురువారం సుప్రీం కోర్టుకు నివేదిక ఇవ్వనున్నది. ఈ నివేదిక ఆధారంగా సుప్రీం కోర్టు విచారణ చేయనున్నది.

## పదవుల్లో మహిళలకు అన్యాయం




ఈ న్యూస్: కాంగ్రెస్‌లో పదవుల లొల్లి కొనసాగుతూనే ఉంది. కాంగ్రెస్ కమిటీల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని గాంధీభవన్‌లోని పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ చాంబర్ ఎదుట బుధవారం మహిళా కాంగ్రెస్ నేతలు నిరసనకు దిగారు. ప్రభుత్వం, కార్పొరేషన్ పదవుల్లోనూ మహిళా నేతలకు సరైనా ప్రాధాన్యత దక్కడంలేదని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. పదవులన్నీ పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ బంధువులకే ఇచ్చుకుంటున్నారని ఆరోపించారు. ఎన్నో ఏండ్ల నుంచి పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న తమకు కాంగ్రెస్‌లో తగిన గుర్తింపు దక్కడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. కార్పొరేషన్లు, పార్టీ కమిటీల్లో మహిళా కాంగ్రెస్ నేతలకు అవకాశం కల్పించాలని, పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మహిళా డిక్లరేషన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలంటూ కొందరు నేతలు క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేసినట్టు గాంధీభవన్ వర్గాలు తెలిపాయి.

### కాంగ్రెస్ పెద్దలతో టీపీసీసీ చీఫ్ భేటీ

టీపీసీసీ కూర్పుపై పార్టీ అధిష్ఠానం పెద్దలతో చర్చించేందకు ఢిల్లీ వెళ్లిన టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ బుధవారం సాయంత్రం పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యా రు. అలాగే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో సమావేశమై టీపీసీసీ పదవులపై చర్చించారు. అనంతరం పార్టీ ఇన్‌చార్జితో కలిసి వేణుగోపాల్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీ లో టీపీసీసీ కూర్పుతోపాటు అనుబంధ కమిటీలకు ఆమోదం పొందే అవకాశాలున్నట్టు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## ప్రాంతీయం



హైదరాబాద్లో జరుగుతున్న మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొన్న 110కి పైగా దేశాలకు చెందిన యువతులు బుధవారం ములుగు జిల్లా రామప్ప ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గుస్సాడీ నృత్య ప్రదర్శన, ఒగ్గు డోలు ప్రదర్శన ద్వారా కళాకారులు వారికి ఆత్మీయంగా స్వాగతం పలికారు. అనంతరం వారు ఆలయంలో స్వామివారి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సదరు మహిళలు వరంగల్లోని వెయ్యి స్తంభాల గుడిని కూడా దర్శించుకున్నారు.

